హస్తంకు ఓటేస్తే 'ఆరు గ్యారంటీ'లు

● ప్రజలకు సేవ చేసేందుకు ముందుకు వచ్చా ● ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తా ● కాంగ్రెస్ అభ్యర్థి వొడితెల ప్రణవ్

వీణవంక, నవంబర్ 22 (ప్రభన్యూస్): ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటేసి కాంగ్రెస్‌ను గెలిపిస్తే ఆరు గ్యారంటీలను పక్కాగా అమలు చేస్తామని, తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుందని, ప్రజలకు ప్రయోజనం కలుగుతుందని హుజూరాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి వొడితల ప్రణవ్ అన్నారు. బుధవారం వీణవంక మండలంలోని రెడ్డిపల్లి, శ్రీరాములపేట, కోర్కల్, లస్మక్కపల్లి గ్రామాలలో కాంగ్రెస్ నాయకులతో కలిసి వొడితల ప్రణవ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వొడితల ప్రణవ్‌కు మహిళలు మంగళహారతులు పట్టి అపూర్వ స్వాగతం పలికారు. ఆయా గ్రామాలలో అందరిని అప్యాయంగా పలుకరిస్తూ హస్తం గుర్తుకు ఓటేసి తనను దీవించాలని కోరారు. ఈ ఎన్నికల ప్రచారంలో వొడితల ప్రణవ్ మాట్లాడుతూ...రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కేసిఆర్ అవినీతి పాలన నడుస్తోంది, కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరుగుతుందని, మంచి పాలన కొన సాగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటకు వంద శాతం కట్టుబడి పని చెస్తుందన్నారు. అధికారంలోకి రాగానే మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ప్రతి నెల 2500, రూ.500 గ్యాస్ సిలిండర్. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రైతు భరోసా కింద రైతులు. కౌలు రైతులకు 15 వేలు, వ్యవసాయ కూలీలకు 12వేలు, వరి పంటకు 500 బోనస్ అందుతుందన్నారు. గృహ జ్యోతి పథకం కింద ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు, ఇల్లు లేని వారికి ఇంటిస్థలంతో పాటు 50 లక్షలు. ఉద్యమకారులకు 250 చ.గ ఇంటిస్థలం, యువ వికాసం కింద విద్యార్థులకు 5 లక్షల విద్యా భరోసా కార్డులు, ప్రతి మండలంలో ఇంట ర్నేషనల్ స్కూల్స్, చేయూత కింద వృద్ధులకు, వికలాంగులకు 4వేల పెన్షన్. 10 లక్షల ఆరోగ్య శ్రీ బీమా కల్పిస్తామన్నారు. హుజూరాబాద్ నియోజకవర్గంలో సొంత ఖర్చులతో ప్రతి మండలానికి స్టడీసెంటర్. గ్రంధాలయాలను నిర్మిస్తామని హామీ ఇచ్చారు. మహిళలు, యువకులు, ఓటర్లు ఆలోచించి మీ బిడ్డగా నిండు మనసుతో దీవించి హస్తం గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మండల అధ్యక్షుడు శ్యామ్ సుందర్ రెడ్డి, కర్ర భగవాన్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు సుకసి యాదగిరి, గుంటి రవీందర్, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు జైపాల్ రెడ్డి,సాహెబ్ హుస్సేన్, జున్నుతుల మధుకర్ రెడ్డి,చింతల హరీష్ రెడ్డి, అడిగోప్పుల సంపత్, అనిల్ రెడ్డి, వెంకన్న, సురేందర్ రెడ్డి, సంపత్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఓటు అభ్యర్థిస్తున్న వొడితల ప్రణవ్

ఆశీర్వదించండి..సేవ చేసి రుణం తీర్చుకుంటా

● బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి

హుజూరాబాద్ టౌన్, నవంబర్ 22 (ప్రభన్యూస్): నియోజకవర్గ ప్రజలు ఒక్కసారి ఆశీర్వదించి గెలిపిస్తే ప్రజలకు సేవ చేసి రుణం తీర్చుకుంటానని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ప్రభుత్వ విప్ పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం మండలంలోని సింగాపూర్, తుమ్మనపల్లి, మాందాడిపల్లి గ్రామాల లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి పాడి కౌశిక్ రెడ్డి విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో పాడి కౌశిక్‌రెడ్డికి ఆయా గ్రామాల మహిళలుమంగళహారతులు పట్టి కుంకుమ తిలకం దిద్ది స్వాగతం పలికారు. కోలాట నృత్యాలతో, జన నీరాజనాలతో ఎన్నికల ప్రచారం పండుగ వాతావరణాన్ని తలపించింది. ఈ సందర్భంగా పాడి కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ ... రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, ప్రజలంతా ఆలోచించి ఓటువేయాలని కోరారు. తాను చెప్పిన పనులను చేయకుంటే మళ్లీ ఓటు అడగనని అన్నారు. మూడోసారి కెసిఆర్ ప్రభుత్వమే వస్తున్నప్పుడు ఇక్కడ హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్ధి చెందాలంటే బీఆర్ఎస్ పార్టీకే ఓటు వేయాలని ఆయన అన్నారు. వేరే పార్టీలకు ఓటు వేస్తే ఆ ఓటు దుర్వినియోగం అవుతుందని అందుకని ప్రజలు ఆలోచించి ఓటేయాలని కోరారు. ముఖ్యమంత్రికేసీఆర్ తోపాటుఆరోగ్యశ్రీని 15 లక్షలకు పెంచుతామని, ఇంట్లో ఎవరైనా అకాల మరణం చెందితే ప్రభుత్వమే కెసిఆర్ ధీమా ఇంటి ఇంటికి ధీమా పథకం ద్వారా ఆకుటుంబానికి 5 లక్షల అందిస్తామని అన్నారు. ఆలాగే రైతు బంధు కూడా 16వేలు పెంచుతామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న తర్వాత కెసిఆర్ ని ఒప్పించి వెయ్యి కోట్లు తీసుకువచ్చి హుజరాబాద్ ను అభివృద్ధి చేస్తానన్నారు. నియోజకవర్గంలో ఉన్న సమస్యలన్నీ పరిష్కరిస్తానని అన్నారు. మిగిలిపోయినరోడ్లు, భవనాలు, దేవాలయాలు అన్ని పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. ఎన్నికల ప్రచారలో భాగంగా ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చుకుంటే మరోసారి ఓటు కోసం మీ ముందుకు రానని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 24 గంటల కరెంట్ ఇస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వం కావాలో లేక మూడు గంటల కరెంటు ఇస్తానన్న కాంగ్రెస్, మోటార్ల దగ్గర మీటర్లు పెడతామన్న బీజేపీలు కావాలోఆలోచించుకోవాలన్నారు. ఈ కార్యక్రమా ల్లో పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ గెల్లు శ్రీనివాస్‌యాదవ్, మాజీ మంత్రి, నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జీ ఇనుగాల పెద్దిరెడ్డి, మాజీ ఎస్సీకార్పొరేషన్ వైర్మన్ బండ శ్రీనివాస్‌లతో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

దండం పెడుతూ ఓట్లు అభ్యర్థిస్తున్న పాడి కౌశిక్‌రెడ్డి

మా పెద్ద కొడుకు కేసీఆర్ కారు గుర్తుకు ఓటేస్తాం

● బీఆర్ఎస్ అభ్యర్థి కౌశిక్ రెడ్డికి మద్దతు తెలిపిన వృద్ధులు

జమ్మికుంట, నవంబర్ 22 (ప్రభన్యూస్): ప్రతి నెల 2వేల పెన్షన్ పంపిస్తున్న మా పెద్ద కొడుకు కేసిఆర్‌కే మేము ఓటు వేస్తామనిజమ్మికుంటలోని 22వ వార్డు అంబేద్కర్ కాలనీలో ఎన్నికల ప్రచారానికి వెళ్ళిన బీఆర్ఎస్ నాయకులకు పలువురు వృద్దులు ఆభయమిచ్చారు. బుధవారం 22వ వార్డులో కౌన్సిలర్ గుల్లి పూలమ్మ మొగిలి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డికి మద్దతుగా నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేగా పాడి కౌశిక్‌రెడ్డిని, ముఖ్య మంత్రిగా కేసిఆర్‌ను గెలిపించాలని కోరారు. కాగా ఎన్నికల ప్రచారంలో పలువురు వృద్దురాళ్ళు తమ మనసులోని మాటలు బీఆర్ఎస్ నాయకులకు రెట్టింపు ఉత్సాహాన్ని ఇచ్చాయి. ఇంటికి పెద్ద కొడుకులా ప్రతి నెల 2వేల పెన్షన్ పంపిస్తున్న కేసిఆర్ కారు గుర్తుకు ఓటేస్తామని మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు మంద రాజేష్, గుల్లి ప్రతాప్, వడ్లూరి శశి, గుల్లి రమేష్, వడ్లూరి సంపత్, గుల్లి వంశీ, ఆరెపల్లి మల్లయ్య, గుల్లి కుమార్, ఇల్లందుల భద్రయ్య, రత్నాకర్‌లు పాల్గొన్నారు.

కాంగ్రెస్ విజయభేరి సభను విజయవంతం చేయాలి

● పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సొల్లు బాబు

సమావేశంలో మాట్లాడుతున్న సొల్లు బాబు, పుష్పలత

హుజూరాబాద్ టౌన్, నవంబర్ 22 (ప్రభన్యూస్): నేడు జమ్మికుంటలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించతలపెట్టిన కాంగ్రెస్ విజయభేరి బహిరంగ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సొల్లు బాబు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వేముల పుష్పలత లు కోరారు. బుధవారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ...గురువారం జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల క్రీడా మైదానంలో భారీ బహిరంగ సభకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు, ఈ సభకు పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డితో పాటు పలువురు సీనియర్ నేతలు హాజరవుతారని తెలిపారు. మధ్యాహ్నం 1.30 గంటలకు పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి సభావేదికకుచేరుకుంటారని తెలిపారు. నియోజకవర్గం నుంచి పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు, ఓటర్లు, అభిమానులు అన్ని వర్గాల ప్రజలు తరలివచ్చివిజయభేరి సభను విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎర్ర రవీందర్, బీసీ సెల్ అసెంబ్లీ అధ్యక్షులు కుర్ర శ్రీనివాస్‌గౌడ్, పట్టణ అధ్యక్షులు మహిపాల్, ఎర్ర రమేష్, గంట కుమార్, ఎర్ర శ్రీను, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి మా తమ్ముడిని ఆశీర్వాదించండి

● బీఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి సోదరుడు కార్తీక్‌రెడ్డి

వీణవంక, నవంబర్ 22 (ప్రభన్యూస్): బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి మా తమ్ముడు బీఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డిని ఆశీర్వదించి గెలిపించాలని పాడి కౌశిక్‌రెడ్డి సోదరుడు పాడి కార్తీక్‌రెడ్డి కోరారు. వీణవంక మండల కేంద్రంలో బుధవారం బీఆర్ఎస్ నాయకులతో కలిసి కౌశిక్ రెడ్డికి మద్దతుగా ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటేసి మా తమ్ముడు కౌశిక్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓట్లను అభ్యర్థించారు.పాడి కార్తీక్‌రెడ్డి మాట్లాడుతూ...బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను దేశవ్యాప్తంగా ఇరత రాష్ట్ర ప్రభుత్వాలు అభినందిస్తున్నాయని, ఆయా రాష్ట్రాలలో మనలాంటి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాయన్నారు.ఈ నెల 30న జరిగే ఎన్నికలలో పాడి కౌశిక్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. సర్పంచ్ నీల కుమార్, వైస్ ఎంపీపీ రాయిశెట్టి లత శ్రీనివాస్, నాయకులు గెల్లు మల్లయ్య, నీలపున్నం చందర్, యాసీన్, మహేష్, మొండయ్య, కొమురయ్య, వార్డు మెంబర్లు, పాల్గొన్నారు.

ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

● చొప్పదండి సీఐ రవీందర్

గంగాధర ,నవంబర్22(ప్రభన్యూస్): ఈనెల 30న జరుగనున్న శాసన సభ ఎన్నికల్లో నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని చొప్పదండి సిఐ రవీందర్ హెచ్చరించారు. బుధవారం గంగాధర మండలం గర్షకుర్తి గ్రామంలో స్పెషల్ యాక్షన్ టీం స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో కవాతు నిర్వహించి పాతనేరస్తులకు కౌన్సిలింగ్ చేపట్టారు. అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న దృష్ట్యా ఎటు వంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్తగా గ్రామంలో కవాతు నిర్వహించడం జరిగిందన్నారు. ముందస్తు చర్యల్లో భాగంగా పాతనేరస్తులను అధికారుల ముందు బైండోవర్ చేశామని నిబంధనలు ఉల్లంఘిస్తే జైలు శిక్ష పూచికత్తు సొమ్ము జప్తు చేయబడుతుందని హెచ్చరించారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ముగిసేలా చూడడమే తమ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సైలు పుల్ల అభిలాష్, రామడుగు చొప్పదండి ఎస్సైలు తిరుపతి, ఉపేంద్ర చారి స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

PAVLOV COLLEGE OF TEACHER EDUCATION

Vil: Vedira, **Mdl:** Ramadugu, **Dist:** Karimnagar.505 451

B.Ed. (2023-24) - SPOT ADMISSIONS

The following unreported B.Ed candidates should Report on or before 01-12-2023 by 5-00pm otherwise their seats will be cancelled and the same & Left over Seats (17)may be filled with spo t admissions on 02- 12-2023 at 10am at our college campus as per the guidelines of Convener, TS Ed.CET-2023.

S.No.	RANK	HT.NO	NAME	METHODLOGY	ALLOTED CATEGORY
D1	9355	2326002004	LAKKAM ARCHANA	BIOLOGICAL SCIENCES	REG_BCD_OU_GEN
D2	15020	2316002071	RAJU MUTHYAM	BIOLOGICAL SCIENCES	REG_BCA_OU_GEN
D3	15721	2336001309	ARELLI RAGHAVI	BIOLOGICAL SCIENCES	REG_SC_OU_GEN
D4	19513	2316009032	GOGARLA ANUSHA	PHYSICAL SCIENCES	REG_OPEN_OU_FEMALE
D5	14008	2336009038	JYOTHI KATHI	SOCIAL STUDIES	REG_BCB_OU_FEMALE
D6	24503	2336002001	TALLAPALLI VANI	SOCIAL STUDIES	REG_BCD_OU_GEN
D7	24761	2336001688	CHENNA SARITHA	SOCIAL STUDIES	REG_BCD_UNR_GEN

Note : 17-Seats are not filled by Convener TS Ed.Cet-2023

The candidates those who are interested and qualified in TS Ed. Cet 2023 are informed to attend spot admission with all original Certificates .

Contact Numbers: 9000450452, 93 90409274

Sd/-
Secretary&Correspondent

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం : 501, సల్‌కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ - 110025
సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్‌సి366027

వేలం ప్రకటన

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెలిపిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులలో సహ వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికీ వారిచే సర్దుబాటు చేయబడలేదు. రుణగ్రహీతలందరికీ ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం చేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలు పొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా **07.12.2023న మ॥ 12.00 గం॥లకు** వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీతలతో సహ అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

శాఖ	ఖాతా నెం.	ఖాతాదారుని పేరు	తండ్రి/ భర్త లేదా భార్య పేరు	చిరునామా	ఖాతా తెరచిన తేది	చెల్లించవలసిన మొత్తం
ఇండర్	101042517049	కంబోజి వేణుగోపాలాచారి	తండ్రి దేవయ్య	7 70 1, సుభాష్‌నగర్, పీర్సపల్లి, కరీంనగర్ స్కూల్ టిఎస్ 505305	22-07-2023	123005.89

వేలం తేది : 07.12.2023న మ॥ 12.00 గం॥లకు

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.

సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

గమనిక: 21.11.23 తేదీన ఇంతకుముందు ప్రచురించబడి 28.11.23 వేలం షెడ్యూలుగా కలిగినది చెల్లనేరదు అది 07.12.23నకు లీ షెడ్యూలు చేయబడినది. అసౌకర్యానికి చింతిస్తున్నాము.